గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్

**రిట్ పిటిషన్ నెంబరు.72/2015**

**<u>ఉత్తర్వు:</u>**

వారి యొక్క సాగులో ఉన్న భూమి నుండి స్వాధీనం కోల్పోతామను భయంతో , ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది.

2. నేటికీ నాల్గు దశాబ్దములు పైగా , కృష్ణా జిల్లా, పెనమలూరు గ్రామం మరియు మండలంలో ఉన్న సర్వే నెం . 79/2 లో ఒకొక్కటి ఎకరం . 0.20సెంట్లు కొలతలు గల భూములు వారి స్వాధీనంలో ఉన్నవని,మరియు ప్రస్తుతం, ప్రతివాది-అధికారులు, పాటించవల్సిన పద్ధతి క్రమాన్ని అనుసరించకుండా, వారిని స్వాధీనం నుండి తొలగించుటకు బెదిరించుచున్నారని క్లుప్తంగా పిటిషనర్ల యొక్క కేసు.

3. ఇరుపక్షాల వాదనలను విన్నాము.

4. తేది. 07-01-2015న నోటీసు జారీకి ఉత్తర్వు ఇవ్వబడినది , మరియు గట్టిగా చెప్పబడిన వాటిలోని వాస్తవమును పరిశీలించమని, సహాయ ప్రభుత్వ న్యాయవాది కోరినారు.

5. ఈ రోజున,విద్యావంతుడైన సహాయ ప్రభుత్వ న్యాయవాది నివేదించినది ఏమనగా, పిటిషనర్లు "ఏకసాల్" ( ఒక సంవత్సరం కౌలు) సేద్యము చేసుకొనుటకు అనుమతించబడినారు, మరియు అటువంటి కౌలు కాలం ప్రకారము పొడిగించబడినది; మరియు వాస్తవానికి, ప్రతి సందర్భములోను అది కేవలం దరఖాస్తు చేసిన మీదటనే మరియు అర్హతలను పరిగణించిన మీదట, కౌలు పొడిగించబడినది. రిట్ పిటిషనర్లు, వారంతట వారే,'ఏక్ సాల్' కౌలుపై భూమి సేద్యమునకు అనుమతించబడేనని, వారి

నివేదనలలో అంగీకరించినారని, ప్రతి సంవత్సరము ఆధారంగా అది పొడిగించబడెనని ఆయన పేర్కొనెను.

6. ప్రతిపక్ష, నివేదనలు పరిగణించుచూ మరియు నిర్ధిష్ట విధానం లేక చట్టము ఇచ్చు నిర్ధిష్ట హక్కు లేకపోవుట వలన , ప్రశ్నలో ఉన్న భూములపై పిటిషనర్లను శాశ్వత హక్కు ఇచ్చుటకు , ప్రతివాది–అధికారులకు ఆదేశము ఇవ్వజాలము . కానీ కౌలుపై వారి ఇవ్వబడిన భూములపై పిటిషనర్లు కేవలం ఆధారపడి ఉన్నందు వలన , కాలానుగుణంగా ప్రభుత్వము కల్పించుచున్న పథకములు /విధానములు నిబంధనలపై వారి కేసు పరిగణించవల్సిన అవసరమున్నది .పిటిషనర్లు ఒప్పుకున్నట్లు గానే వ్యవసాయదారులు మరియు చాలా కాలంగా స్వాధీనం మరియు అనుభవంలో ఉన్నారు . మరియు పంటలను కూడా పండించారు , ప్రస్తుత కాలాను గుణ పంటను కోయు సమయం వరకు , వారి స్వాధీనమును భంగపర్చరాదు .కానీ, కౌలును పోడిగించుటను కోరుతూ , ప్రతివాది–అధికారులను దరఖాస్తు పెట్టుకొనుటకు , పిటిషనర్లకు స్వేచ్ఛ ఇవ్వబడినది ; మరియు అటువంటి దరఖాస్తు చేసుకున్నప్పుడు, ప్రతివాదులు దానిని పరిగణించి మరియు , చట్ట ప్రకారం సముచిత ఉత్తర్వులు జారీ చేయవలెను.

పైన పేర్కొన్న పరిశీలనలతో, రిట్ పిటిషన్ పరిష్కరించబడినది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

**చల్లా కోదండరామ్ న్యాయమూర్తి**

25 ఫిబ్రవరి ,2015